8 పేజీలు అణా: ప్రారంభం 1930 R. No. M. 3152.

# జమీన్ రైతు

"Zamin Ryot" Nellore.
(A National Kisan Weekly)

సంపాదకుడు:
నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 12 | శుక్రవారము : నెల్లూరు : 3—10—41 | సంచిక 40

## ★ నెల్లూరులో ★
# దశారా దురంతములు

### తుపాకి కాల్పులు - నరసమ్మ వీర మరణము - లాఠీ దెబ్బలు - పోలీసు అధికారుల అత్యాచారాలు

### వచ్చిన పులులు 56, చిక్కిన పులులు 14.

నల్లజండా అరెస్టులు 144. గాడిదలు, గుఱ్ఱములు, పందులు, కుక్కలకు పులివేషాలు.

—మా ప్రత్యేక విలేఖరి.

శుక్రవారము 26:

**పాటూరు సుబ్బరామయ్యగారికి లాఠీ ప్రయోగం.**

సాయంత్రము 8 ఘంటలనుండి 8 ఘంటల వరకు తిప్పరాజువారిసత్రమువద్ద చుట్టుప్రక్కల నుండే సన్నవీధులంతా లాఠీప్రయోగము తీవ్రముగా జరిగినది. వినాయకసినిమావద్ద నొక ముసలి యూనాదివానికి తీవ్రమైన గాయముతగిలి ఆసుపత్రిలో డ్రెస్సింగు చేయబడెను. ఖద్దరు షాపు ప్రక్కసందులో నొక వృద్ధు పరుగెత్తబోయి సైడుకాలువలో పడినను, పడినవానిని తీవ్రముగా లాఠీచార్జి చేసి, బూట్సుకాళ్లతో తన్నిరి. తిప్పరాజువారిసత్రమువద్ద నొక అనాథ పద్దె పిల్లకాయ 8 సంవత్సరములబాలుని లాఠీతో కొడుచుండగా అయ్యో పాపమని అడ్డువచ్చినందుకు పాటూరు సుబ్బరామయ్యను లాఠీలతో కొట్టి అరెస్టుచేసిరి. ఎడమ మోకాటిచిప్పకు గొప్ప దెబ్బయును కుడి మణికట్టు, ఎడమ భుజము, ఎడమ పిర్రమీద మంచిదెబ్బలుతగిలినవి. డొక్కలో లాఠీతో పొడిచిరి. పురగండ్ల ఆదినారాయణమూర్తి, డా॥ వెంకటసుబ్బయ్య మరి కొందరి ఇండ్లవద్ద తెలుపులను సైతము లాఠీలతో కొట్టిరి. కొత్తహాలుకు దూరముగ రైలురోడ్డు ప్రక్కన నైటుపోయి వచ్చుచుండినవారిని తీవ్రముగ లాఠీలతో మోదిరి. వారిలో జిల్లాబోర్డు స్కూలు టీచరు ఒకరు, కావలిటీచరు బి. ఎ. ఎల్. టి. ఒకరు అరెస్టుచేయబడిరి. ఆ సందర్భమున మొత్తము 23 మంది అరెస్టుచేయబడి రాత్రి 9 గంటలకు 8 గురిని మాత్రమే లాకప్‌లోనుంచి మిగిలినవారిని వదలివేసిరి.

శనివారం 27:

ఈదినం సాయంత్రం గెండవపులి కన్నయ్య పొగతోటలోనుండివచ్చి ట్రంకురోడ్డులో అరెస్టు కాబడెను.

★

సాయంత్రం 9 ఘంటలకు పాటూరు సుబ్బరామయ్యతోకూడా వుండిన 8 మంది సహా జామీనుమీద వదలబడిరి. 8 తేదికి వాయిదా వేయబడినది.

★

యం. వి. గణపతి, సైదా సుబ్బరామయ్య, వి. పాండురంగరావుగారలు మద్రాసు గవర్నమెంటు ప్రధాన కార్యదర్శిగారిని సందర్శించిరి. సెక్రెటరిగారు వీరు చెప్పినదంతయును సావధానముగా వినిరి.

★

తమిళనాడు హిందూసభవారు సేలములో సమావేశమై, పులివేషములు వేసికొనుట హిందువుల హక్కని హైకోర్టువారు అంగీకరించిరనియు, దానిని గవర్నమెంటువారు చలామణి చేయవలెననియు, నెల్లూరు అధికారుల చర్యలు కోర్టువారిని ధిక్కరించుట కాగలదనియు, హిందువులు అట్టి చర్యలు సహింపరనియు, వెంటనే నెల్లూరులో నిషేధాజ్ఞను దొరతనమువారు ఉపసంహరించుకొనవలెననియు తీర్మానించెను.

ఆదివారం 28:

పౌరులలో కొందరు పురమందిరమున మహాసభ జరుపుటకు నిశ్చయించుకొని డి॥ మేజస్ట్రేటుగారికి తెలియజేసిరి. దానికి ప్రత్యుత్తరమియ్యకుండడం గాకుండా, దానికి జవాబుగ తాను 144 సెక్షన్ ప్రయోగమును పంపించితిననియు, అది తన మిత్రులకు తెలుపవలెనని డిప్టీ మేజస్ట్రేటు స్వామిదాసన్ గారు తెలిపిరి. తీతాల పట్టాభిరామరెడ్డిగారికిని అట్టివార్త పంపబడెను.

★

జీనిగలవారివీధిలో ముస్లిమునొకరిని పొడిచినందుకుగా 8 మందిని పోలీసువారు అరెస్టుచేసిరి.

★

ఈదినము 15 పులులు వచ్చినవి. వానిలో 10 అరెస్టుకాబడినవి. రంగులు వేసుకొన్నవారు కొంతసేపు ఆడి, నీటిలో దుముకుటయూ, రంగులు పోవుటయూ జరుగుచున్నది. ఉయ్యాలకాల్వలో దుమికిన రెండుపులులను పోలీసువారు తీవ్రముగ లాఠీచార్జి చేసిరి. మద్యపతివారివీధిలో దొరికిన మరొక పులినికూడా తీవ్రముగా కొట్టిరి.

★

పోలీసులు బాలురను గోటూరువారి అగ్రహారం మీదుగ తరిమిరి. పిల్లలు రైలురోడ్డు ఎక్కి రాళ్లవర్షం కురిపించిరి. పోలీసువారికి కొందరికి దెబ్బలు తగిలినవి.

కోఆపరేటివ్ బ్యాంకుప్రక్క కయ్యలలో నుండియును, కొత్తహాలుప్రక్కల నుండియును విపరీతముగ తరిమిరి గాని, బాలురచాకచక్యము, ఉత్సాహము, సమయస్ఫూర్తివల్ల పోలీసువారి దురాగతములు ఫలింపలేదు.

సోమవారము 29:

**స్టోన్‌హౌస్ పేటలో లాఠీచార్జి.**

స్టోన్‌హౌస్ పేటలో 4 గం॥లప్పుడు పప్పులవీధికి ఎదురుగ బజారులో ఒక పులి బైటికివచ్చినది. దానితోకూడా పోలీసులుకూడా జాస్తిగానది. తీవ్రమైన లాఠీచార్జీలు చేయబడెను. మూసె వెంకట్రామిసెట్టిగారి ఇంటనుండిన కొలిపాక రామారావు అను పిల్లవానిని సర్కిల్ ఇన్‌స్పెక్టరు వారు స్వయముగా లాఠీతో కొట్టినాడట. బలమైన గాయములు తగిలినవి. ఆ పేటలకు దెబ్బలు తగిలినవి. ప్రజలలో కోపము హెచ్చింది రాళ్లవర్షము కురిపించిరి. ఒక కానిస్టేబిల్‌కు రాతిదెబ్బ తగిలినదట.

ఆదినములో స్టోన్‌హౌస్ పేట వైశ్య వ్యాయామసంఘమందు శ్రీ రా॥ బ॥ ఆమంచర్ల సుబ్బకృష్ణరావుగారి యాజమాన్యమున పురప్రముఖులు పెక్కండ్రు సమావేశమై ప్రస్తుత స్థితులలో కర్తవ్యమునుగురించి చర్చించిరి. హిందువుగాని, మహమ్మదీయుడుగాని, కానట్టి అనుభవ

(కొరవ ఆఖరుపేజీలో)

దశారా పండుగలలో పోలీసువారి లాఠీచార్జీలయందు దెబ్బలు తిన్నవారు, చూచినవారు, ఆదేసందర్భములో జరిగిన కాల్పు విషయమును చూచినవారు, హిందూమహాసభ ఆఫీసురొద్ద తమ స్టేటుమెంట్లు ఇవ్వవలసినదని సభవారు కోరుచున్నారు.

### ? ? ?

—ధరణికోట శ్రీరాం.

ధీరు డెవడురా?
ఇల
వీరు డెవడురా?

హంసతూలికాతల్ప
హాయి నొసగి కోటమాట
తెగరజిమ్మి పేరుపొందు
లేకి పెద్దలా?

మాదిరులకు మిత్తిజ్వాల
కెదురునిల్చి రొదవిచ్చిన
భరతమాత వీరపుత్రి
నరసమాంబయా?

భక్తు డెవడురా?
మేలు
పుణ్యు డెవడురా?

పూలురాల్చి రాతిదేవు
పూజచేసి పరమపుణ్య
లైతిమంచు మురిసిపోవు
జాతి మనుజులా?

హృదయ రక్తధార మాతృ
పదము కడిగి పావనులై
పరమపదము నొంద నెల్లు
పరమపావ్యులా?

నీచు డెవ్వరా?
పరిమ
హీను డెవ్వరా?

కడుపుకూటికొరకు తాళి
తొడుగ బట్ట ముక్కలేక
ఎండవానకుంగి యార్తి
వాడిపోవుటా?

కడుపుపూడ్పగోరి లేత
కుసుమ కోమలాంగి రక్త
ధారతనివి తీరదావి
త్రేపి యాన్చుటా?

# విజృంభణ

అంకితం
|
(గిలవనితిలంపుగా మూలపేటలో పోలీసు కాల్పులకు గురియై మరణించిన ఆమాయక పసిపిల్లకు)
|
'ఉషారాణి'

ఘోరం! ఘోరం!
అంతా ఘోరం

నిగనిగలాడే
కండ్లతోటి
చవచవలాడే
దేహంతోటి
పొంగి పొంగని
యవ్వనంతోటి
ఆమాయక పు మాటల్లో
చూపుల్లో
యడుగుల్లో
జనుల గడబిడ
లోక సంబరం
ఘోర్ల భీకరం
చూడవచ్చినా
పాపను బట్టి
చంపటం
ఘోరం! ఘోరం!
అంతా ఘోరం!

ఏంటి? ఏంటి?
రక్షణయా? లోక భక్షణయా?
నిగనిగలాడే
బక్తాంత్తోటి
కండలు గట్టిన
దేహంతోటి
తెలిసీ తెలీని
మార్గంతోటి
ఒకరికి పూలు
ఒకరికి ముండ్లు
పంచిపెట్టే—
ముండ్లవారు
గోల చేస్తే
నిగనిగలు
ధగధగలు
ధగధగలు
మాటలు
రక్షణయా
లేకుంటే
భక్షణయా?

చేసికోకమా
పడేసికోకమా—
అన్యం పుణ్యం
యెరుగని పాప,
శాపం పాపం
యెరుగని పాప,
ఆనందసాగరానా
ఈదులాడవచ్చిన దాన్ని
రక్తసాగరంలో
జలకమా?
పూలమాలలో
పగిలిపోయా?
మరణగీతిలో
మంత్రాలసరమా?
ఘోరం! ఘోరం!
అంతా ఘోరం!

—


## లలితా హేర్ ఆయిలు (రిజిష్టర్డు)

ఇది గొప్ప మూలికలచే అప్పటమైన కొబ్బరినూనెతో తయారు చేయుబడినది.

దీనివలన మెదడుకుచలువ వెంట్రుకలు పెరుగుట, రాలకుండుట, నలుపురంగుకు మారుట, మున్నగు అద్భుత గుణములు కలుగును




వివరములకు:— 'సాకరియా' పెర్‌ఫ్యూమరి డిపో
201 గిడ్డంగివీధి, నెల్లూరు.

ప్రతిచోట ఏజెంట్లు కావలెను.

మంచి అవకాశము! త్వరపడిరి!!

## వెంకటేశ్వరపజిలు నెం 2 లో

(మాసీలు అన్నరుతో సరిపోవువారికి) రు 700 లున్నూ (ఒకతప్పువారికి) రు 275 లున్నూ

10—10—41 తేదిలోగా మాకుచేరు మొదటి 5 ఎంట్రీలకు రు 25 లు మొత్తం

## రు 1000 లు గెల్వండి.

ముగింపు తే 22-10-41 ది
1 చదురమునకు 0—8—0

మాసీలు M. P. B. లో డిపాజిట్ చేయబడినది.

3 చదురములకు రూపాయి పంపవచ్చును.

| | | | |
|---|---|---|---|
| 1 | కా | [illegible] | క |
| 2 | [illegible] | [illegible] | డు |
| 3 | సిం | [illegible] | ము |
| 4 | [illegible] | [illegible] | ము |
| 5 | సూ | [illegible] | డు |
| 6 | కో | [illegible] | రు |

—ఆధారములు—

1. స్త్రీలు కండ్లకు పెట్టుకొనునది
2. మూడు నేత్రములుగల దేవుడు
3. మృగరాజు
4. ఒక తెలుగుమాసము
5. మనకు వెలుతురు నిచ్చువాడు
6. నాలుగుప్రక్కలా పెట్లుగలిగిన చిన్న చెరువును ఇది అనెదరు.

పూర్తి చేయు విధము: పైన ఇచ్చియుండు ఆధారములనుబట్టి ఖాళీగళ్లు భర్తి చేసి పై తెలిపిన రేటుప్రకారం తెల్లకాగితముల మీద రూళ్ళుగీచి సిరాతో వ్రాసి యెన్ని ఎంట్రీలు అయినను పంపవచ్చును. రుసుము మనియార్డరుద్వారానే పంపి రశీదు ఎంట్రీలతో జతపరచవలెను. 10-10-41 తేదిలోగా మాకు చేరు మొదటి 5 ఎంట్రీలకు గెల్చినను గెలువకయున్నను బహుమతులు ఇవ్వబడును. ప్రతివారికి ఫలితాలిస్టు పంపబడును. యీ పజిల్ కు సంబంధించిన సర్వ హక్కులు, వసూలునుబట్టి బహుమతులు మా మేనేజరు నిర్ణయించును. వారి నిర్ణయమే కడపటిది.

మేనేజరు- వెంకటేశ్వర పజిల్స్,
పెరిదేపి, నెల్లూరుజిల్లా.

నెం 1 రు సీలుఆన్సరు: 1 పున్నెము. 2 ఆరతి. 3 నిక్కము. 4 ద్రవ్యము. 5 తెలుగు 6 సెమలి.

మునిపుంగవుని మహామహిమ.

## రు 5000 బహుమతి

24 ఘంటలలో మీరు యౌవనులు కావచ్చును.


'గోల్డన్ పిల్సు' అత్యద్భుతమైన శాస్త్రపరిశోధన. దీనిని సేవింప మొదలుపెట్టిన 24 గంటలలోనే 15 సంవత్సరముల చిన్నవారగుదురు. ఆశ్చర్యమును కలిగించును. దేహదార్ఢ్యము, శక్తి, నీరసము, జ్ఞాపకశక్తి తగ్గుట, నిద్రపట్టకుండుట, మానసిక శారీరక బలహీనత మున్నగువాటి బాధపడుచుండిన మీకు క్రొత్త ఆశవున్నది. ప్రసిద్ధిగాంచిన యీమందు మీకు యౌవనపుటుత్సాహము నిచ్చును. దీని అద్భుతప్రభావమును స్వీట్జర్లండులో మొక్కలపైనను, చెట్లపైనను వాడి చూచిరి. వాడిన ఆకులుకూడ మళ్లీ మామూలుగా చిగురించినవి. దీనిని సేవించిన ముఖలావణ్యము అవయవసౌష్టవము [illegible] నూరురెట్లధికమగును. వెంటనే 'గోల్డన్ పిల్సు' సేవింప మొదలిడుడు. మందు సేవించుటకు ముందు మీ తూనిక చూచి తర్వాత వారమునాళ్ళ తేడా గమనించండి.

హెచ్చరిక:— మా అద్భుతపరిశోధనలో ప్రభావములేదని ఋజువుచేయు యెవరికైనను రు 5000 లు రొక్కము బహుమతి యొసంగబడును. స్త్రీ పురుషుల ప్రేమ విజృంభించుటకు యింతకంటె వేరెవ్వీ లేవు.

30 దినాలు సీసా 5—0—0
15 దినాలు „ 3—0—0

డా॥ ఎ. సాంబమూర్తి, చికాకోలు

## డాక్టర్ సి. ఎ. కె. చార్య
పల్సు స్పెషలిష్టు
బృందావనం,
నెల్లూరు.



ఆంధ్రదేశమునందు వాడిన పరీక్షించి, పాధ్యాపాధ్యముల నిర్ణయించుటయందు అగ్రగణ్యులు, దీర్ఘవ్యాధి చికిత్సయందు నిపుణులు.

కన్సల్ టేషన్ ఫీజు రు. 1-0-0
పట్నంలో ఇంటికి వచ్చుటకు 2-0-0

గురువారం సాయంత్రంనుంచి, ఆదివారం సాయంత్రం వరకు నెల్లూరులో నుందురు.

స్కూలు

## పుస్తకాలు

హైస్కూళ్లకు - ఎలిమెంటరి స్కూళ్లకు - అన్ని స్కూళ్లకు ప్రతిపుస్తకం ఇక్కడ దొరకుతుంది. ధరలు తక్కువ. అయ్యవార్లకు కమీషన్ లిబరల్ గా యివ్వబడును—

జయప్రభాత్ కంపెనీ,
బుక్ సెల్లర్సు,
(పొత్తూరు లక్ష్మయ్య అంగటిప్రక్క)
బజారు — నెల్లూరు.

150 సం॥లుగా ప్రఖ్యాతి చెందిన

## మదనమంజరి మాత్రలు

ధాతుక్షీణత మలబద్ధకము, స్వప్నస్ఖలనము వీటికి ఉత్కృష్టమైన గుణమును ఇచ్చును. ఇవి రక్తమును, వీర్యమును, అధికపరచి దేహమునకు క్రొత్త ఉత్సాహం కలిగించును. వెల డబ్బీ రు 1
మదనమంజరిఫార్మసీ, చైనాబజారు, మదరాసు
నెల్లూరు: ఆర్యన్ ఫార్మసీ, ట్రంకురోడ్డు.
కావలి ఓరియంటల్ స్టోర్సు.




ఒకసారి "వెల్ కమ్ బీడి" త్రాగిచూచిన దాని సువాసన, శ్రేష్టత మీకు తెలియగలదు—



డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తి
శాస్త్రి బెజవాడ (లేక) రాజమండ్రి
వారి యీక్రింది మందులు యీక్రింది వ్యాధులకు అమోఘముగ పనిచేయును.

ఆరోగ్యసుధ
సమస్త సెగ సవాయివ్యాధులకు 60 మా. 4-0-0

స్త్రీ సుధ
స్త్రీల సమస్త గర్భాశయవ్యాధులకు ,, 3-0-0

ఆనందసుధ
బలహీనత, సమస్త వ్యాధులకు 8 ఔ॥ 3-8-0

ప్రదరామృతము
స్త్రీల శ్వేతరక్త ప్రదరములకు 60 మా॥ 4-0-0

ప్రమేహ సుధ
సమస్త శుక్రనష్టములకు 60 మా॥ 4-0-0

రత్నసుధ
చర్మవ్యాధులకు, రక్త వ్యాధులకు 60 మా॥ 4-0-0

దివ్యసుధ
గర్భిణీస్త్రీల సమస్త వ్యాధులకు 60 మా॥ 4-0-0

సర్వసుధ
ముష్టిమైథునము, నరములబలహీనతకు ,, 10-0-0

ఇంకను శాస్త్రీయముగు సమస్తాయుర్వేదౌషధములను, అత్యుపయోగకరములగు వైద్యగ్రంథములును దొరకగలవు. కేట్లాగు ఉచితం.

---

నమ్మకమయిన నగలవర్తకులు
## గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనిచో ఆర్డరుయిస్తే వెంటనే చేసి యివ్వబడును.

---

ఎస్టేటులాండుయాక్టు, తెలుగు,

ఇప్పటివరకు కాబడిన అన్ని సవరణలు, రూల్సు, జి.ఓ.లు తీర్పులు, చేర్చి తయారుకాబడినది. వెల రు 1-8-0 లు ఆర్డరుతోటి 0-8-0 లు పోస్టేజి పంపవలెను. పంచాయతీబోర్డు కొత్త యాక్టు బిల్లు పోస్టుఖర్చు సహా 0-5-0. పోస్టు స్టాంపులుగా పంపవచ్చును.

ఇదివరలో యాక్టుమాత్రం తెప్పించుకున్నవారి కొరకు, రూల్సు, అపీలు, తీర్పులుమాత్రం వేరుగా బుక్కు తయారుకాబడినది.

పోస్టేజిసహా రు 0—12—0 లు.

మేనేజరు:—
ఆంధ్ర లా జర్నలుఆఫీసు,
నెల్లూరు.

---

పక్షవాతమునకు-

ఎంతకాలంనుంచి ఉన్నా సరే!
ఎంత తీవ్రంగా ఉండినా సరే!
కాళ్లుచేతులు క్షీణించిపోయినా సరే!
ఈమందు వాడిన అమోఘంగా పనిచేయును. పక్షవాతి రోగులు వెంటనే యీమందును ఉపయోగించి ఈశ్వార వ్యాధినుండి విముక్తులుగండి.

వారం మందు 5—0—0

డాక్టరు బొమ్మా కేశవులు,
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

---

కుష్టు బొల్లి : వగైరా

కుష్టు, బొల్లి, మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: కేటలాగు ఉచితం
బి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటరు
జి. వి. రెడ్డి, గోపాలపురం తూ॥ గో॥ జిల్లా

---

## సత్యప్రకటన
ఆశాజీవనము - ఆనందమయజీవనము

బలము × యవ్వనము × ఉద్రేకం

మీ కు
బద్ధకం పోవాలి
నీరసం పోవాలి
నిరాశ పోవాలి
కండరములు పెరగాలి
ఆకలి వేయాలి
జీర్ణశక్తి కలగాలి
రక్తవృద్ధి కావాలి
యౌవనం రావాలి
ఉత్సాహం కలగాలి
జీవితానందానికి మార్గం ఏర్పడాలి

మీకు యిరువది నాలుగు గంటలలో యేనుగశక్తి వస్తుందని గాని, అరచేతిలో ప్రపంచాదందాన్ని అంతనీ పెట్టగలమని గాని అనము కాని, మానవునకు సహజంగా వుండవలసిన బలం, యౌవనం, ఉత్సాహం మీరు పొందడానికి, హాయిగా సుఖజీవనం గడపడానికి అవకాశం వుందని మాత్రం చెప్పగలం.

## శక్తిమయి

శుద్ధిచేయబడిన, పుష్టినిచ్చి, రక్తవృద్ధిచేయగల - ముఖ్య ప్రసిద్ధ ఓషధుల శాస్త్రీయ మిశ్రమమైన యీ ఔషధరాజము, మీకు మంచి బలాన్ని, రక్త వీర్యవృద్ధిని, ప్రసాదిస్తుంది. దానితో మీలో ఉత్సాహము, తేజస్సు, నిండుకళ, వాటిఅంతట అవే ప్రస్ఫుటమౌతవి.

శక్తిమయి ఒకమారు వాడిచూడండి. దాని గుణోపయోగములు మీకే తెలియగలవు

శక్తిమయి 20 రోజుల వాడుకకు — రు. 3—0—0 లు.
[ పోస్టేజి ప్రత్యేకం ]

ఈ రోజునే ఆర్డరు ఇచ్చి చూడండి


సూరజ్ ఫార్మసీ, :: వాచర్ మెకపేట్ - మద్రాసు.


---

## రాధాగోపాల్ కంపెని.
పేరుబడసిన బంగారు, వెండి
నగల వ్యాపారులు
305 & 306 చిన్నబజారు :: :: నెల్లూరు

---


నకలుమందులను చూచి మోసపోకుడు.
40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందిన
దివ్యామృతము
## అమృతాంజనము




## తామర మందు
సకల విధములైన చర్మ వ్యాధులను
రెండేపూతలతో
నిర్మూలము చేయును

---



## డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను, బలమున్ను
ఆరోగ్యమునిచ్చును.

---

## నర్సూస్
ఎక్స్ట్రా బోల్డు
కాఫీ





రెండు
ఉత్తమ
పానీయములు




నర్సూస్
బి. ఓ. పి.
టీ

నర్సూస్ మాన్యు ఫాక్చరింగ్ కంపెనీ..
సేలం.
దక్షిణ ఇండియా అంతటను ప్రాంచీలు కలవు.
TC-N 1

---




---

నమ్మకమైన
## నగలదుకాణం
నమ్మకము, త్వరగా యివ్వుట, కొత్తరకాలు.
వీటికి ప్రసిద్ధికెక్కిన అంగడి ఏది?
★
గుండాల వెంకట
సుబ్బారెడ్డి & సన్స్
చిన్నబజారు :: నెల్లూరు.

